www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 18 మార్చి 2024 | 5 | ఏలూరు

స్పందన రద్దు : కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున కలెక్టర్ కార్యాలయం, జిల్లాలోని అన్ని డివిజనల్, మండల, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రతి సోమవారము నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

ఏలూరు స్పోర్ట్స్ : ఆదివారం నుంచి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సోమవారం నుంచి నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పి మేరీ ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం మధ్యాహ్నం కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో ఎన్నికల కోడ్ ఆదివారం నుండి అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కార్యక్రమాలను ఒక్కొక్కటిగా రద్దు చేశారు. అందులో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని సోమవారం నుంచి రద్దు చేశారు.

పోలవరం.. ఎవరి పరం..!

- వైసిపి అభ్యర్థి ఎస్‌టి కాదంటూ అధికారులకు ఫిర్యాదులు
- మళ్లీ తెల్లం బాలరాజే బరిలోకి దిగుతారని ప్రచారం
- నిర్వాసితుల వద్దకు వెళ్లేందుకు ఎంఎల్‌ఎ బాలరాజు వెనుకంజ అంటూ చర్చ
- జనసేనకు సీటు ఇవ్వడంపై టిడిపి నేతల్లో ఆగ్రహం
- జనసేన అభ్యర్థిపైనా రకరకాల ఊహాగానాలు
- ఏ పార్టీ అధికారంలో ఉన్నా నిర్వాసితులకు అన్యాయమేనా..?

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పోలవరం నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారింది. అటు అధికార వైసిపి, ఇటు ప్రతిపక్ష టిడిపి, జనసేనలో అదే పరిస్థితి నెలకొంది. వైసిపి అభ్యర్థిగా ప్రస్తుత ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు సతీమణి తెల్లం రాజ్యలక్ష్మిని అధిష్టానం ప్రకటించింది. తెల్లం బాలరాజుపై వ్యతిరేకత ఉండటంతో ఈసారి ఆయన భార్యకు టిక్కెట్ ఇచ్చినట్లు చర్చ నడుస్తోంది. అయితే వైసిపి అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి ఎస్‌టి కాదని జిల్లా కలెక్టర్ వరకూ ఫిర్యాదులు అందాయి. తెల్లం రాజ్యలక్ష్మి తల్లి భీమమ్మ ఎస్‌టి అని, ఆమె తెల్లిబలిజ సామాజిక తరగతికి చెందిన కుక్కల సుబ్బారావును వివాహమాడిన తర్వాత తొలి సంతానంగా రాజ్యలక్ష్మి పుట్టిందని ఫిర్యాదులో ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు మడకం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పరిస్థితి నెలకొంది. దీంతో అధికారులు రాజ్యలక్ష్మి సామాజిక తరగతి నిర్ధారణకు విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. తెల్లం రాజ్యలక్ష్మి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తర్వాత పరిశీలనలో ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. దీంతో రాజ్యలక్ష్మితోపాటు రెండో నామినేషన్‌గా తెల్లం బాలరాజు వేస్తారని, చివరికి బాలరాజే వైసిపి అభ్యర్థిగా ఉంటారనే చర్చ నడుస్తోంది. తెల్లం బాలరాజుపై వ్యతిరేకత ఉందనే కారణంతో టిక్కెట్ ఆయన భార్యకు మార్పు చేశారని, ఆయనే బరిలో ఉంటే పరిస్థితి ఏమిటనే చర్చ వైసిపిలోనూ సాగుతోంది. గత ఎన్నికల్లో పోలవరం నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ కింద రూ.పది లక్షలు, 2006కు ముందు సేకరించిన భూములకు ఎకరాకు రూ.పది లక్షలతోపాటు, భూమికి భూమి, 18 ఏళ్ల నిండిన యువతకు పరిహారం ఇస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. ఐదేళ్ల కాలం కరిగిపోయినా నిర్వాసితులకిచ్చిన హామీ నెరవేర్చలేదు. ప్రాజెక్టులకు పరిహారం ఇచ్చి ఖాళీ చేయించకుండానే పోలవరం ప్రాజెక్టు కాపర్ డ్యామ్ పూర్తి చేశారు. దీంతో ప్రతియేటా జులై, ఆగస్టు నెల్లలో విరుచుకుపడుతున్న గోదావరి వరదలకు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఉన్న 107 గ్రామాలకు చెందిన 20 వేలకుపైగా నిర్వాసిత కుటుంబాలు ముంపుబారిన పడుతున్నారు. నెలలు తరబడి కొండలు, గుట్టలపై బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. పరిహారం ఇస్తే తాము వెళ్లిపోతామంటూ నిర్వాసితులు నెత్తినోరు మొత్తుకున్నా వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు. తమ తరపున మాట్లాడటంలో ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు విఫలమయ్యారనే ఆగ్రహం నిర్వాసితుల్లో నెలకొంది. ఈ కారణంగానే ఈసారి టిక్కెట్ బాలరాజు భార్యకు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇటీవల కుక్కునూరులో జరిగిన ఆసరా చెక్కుల పంపిణీకి సైతం తెల్లం బాలరాజు వెళ్లకుండా భార్య రాజ్యలక్ష్మిని పంపించారు. అక్కడకు వెళ్తే నిర్వాసితులు నిలదీసే అవకాశం ఉందని తెలిసి వెళ్లలేదని చెబుతున్నారు. ఆ ప్రాంతంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు బాలరాజు దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారనే చర్చ నడుస్తోంది. ఈ తరుణంలో తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ తిరస్కరణకు గురైతే పరిస్థితి ఏమిటనే చర్చ నియోజకవర్గంలో నడుస్తోంది.

టిడిపి రచ్చ.. జనసేనలో అభ్యర్థి టెన్షన్

పోలవరం టిక్కెట్ జనసేనకు కేటాయించినట్లు స్పష్టత రావడంతో స్థానిక టిడిపి నాయకుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. బొరగం శ్రీనివాస్‌కు టిక్కెట్ ఇస్తేనే పని చేస్తామని, లేకపోతే పని చేయబోమంటూ ఇప్పటికీ టిడిపి నాయకులు చెబుతూనే ఉన్నారు. దీంతో ఎన్నికల్లో టిడిపి, జనసేన మధ్య సమన్వయం ఎలా ఉంటుందనే చర్చ నడుస్తోంది. మరోవైపు పోలవరంలో జనసేన అభ్యర్థి ఎవరనే దానిపై ఆ పార్టీలో టెన్షన్ నెలకొంది. ఇప్పటి వరకూ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న చిర్రి బాలరాజుకు టిక్కెట్ వస్తుందో, లేదో తెలియని పరిస్థితి నెలకొంది. ఈయన ఆర్థికంగా బలంగా లేకపోవడం కారణంగా మార్పు చేస్తారని ప్రచారం సాగుతోంది. జనసేన అభ్యర్థిగా మొడియం సూర్యచంద్రరావు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇతనికి టిక్కెట్ ఇస్తే జనసేనలో చీలికలు వచ్చే ప్రమాదం ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో పోలవరం టిక్కెట్‌పై టిడిపి, జనసేనలో తీవ్ర కుమ్ములాటలు జరుగుతున్నాయి. జనసేన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత మరోసారి కుమ్ములాటలు, ఆందోళనలు జరిగే పరిస్థితి స్పష్టంగా కన్పిస్తోంది.

ఏ ప్రభుత్వమొచ్చినా నిర్వాసితులకు అన్యాయమే..?

గతంలో టిడిపి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం సైతం పోలవరం నిర్వాసితులకు అన్యాయం చేసిన పరిస్థితి ఉంది. నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా ప్రాజెక్టులో భాగంగా ఉన్న కాపర్ డ్యామ్‌ను పూర్తి చేసి నిర్వాసితులను ముంచేస్తున్న పరిస్థితిని తీసుకొచ్చారు. గత ఎన్నికల్లో నిర్వాసితులకు ప్రత్యేకంగా హామీలిచ్చినా వైసిపి అమలు చేయలేదు. నిర్వాసితుల పట్ల టిడిపి, వైసిపి ప్రభుత్వాలు సైతం తీవ్ర అన్యాయం చేశాయి. పోలవరం కేంద్ర ప్రాజెక్టు. నిర్వాసితులకు పరిహారం సొమ్ములు ఇవ్వాల్సిన బాధ్యత బిజెపిపై ఉంది. అయితే మోడీ సర్కార్ పట్టించుకోలేదు. పోలవరం నిర్వాసితులకు అన్యాయం చేసిన ఈ పార్టీలు మళ్లీ ఓటు కోసం నిర్వాసితుల వద్దకు వెళ్తుండటం గమనార్హం. ఎన్నికల బరిలో ఏం జరుగుతుందో వేచిచూడాల్సి ఉంది.

సిఎఎ అమలు చేయబోమని ప్రకటించాలి

సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సిఎఎను మన రాష్ట్రంలో కూడా అమలు చేయబోమని అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రకటించాలని సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం స్థానిక అంజూమాన్ ఫంక్షన్ హాల్లో సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షతన సిపిఎం ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె.రాజనాల రామ్మోహన్ రావు, ఆమ్ ఆద్మీ అధ్యక్షులు మస్తాన్, జమాతే ఇస్లామిక్ సంస్థ అధ్యక్షులు ఇస్మాయిల్ షరీఫ్, బిఎస్‌పి ఏలూరు అధ్యక్షులు రత్నబాబు మాట్లాడారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు దేశ ప్రజలను మత ప్రాతిపదికన విడగొట్టాలని చూస్తున్నాయని విమర్శించారు. సిఎఎ పేరుతో సరిహద్దు దేశాల నుంచి ముస్లిం యేతరులకు మాత్రమే పౌర సత్వం ఇస్తాననడం మానవత్వం కాదన్నారు. మానవత్వం అంటే అందరినీ ఒకే విధంగా చూడాలన్నారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌కు నిజంగా హిందువులంటే ఎటువంటి బాధ్యతా లేదన్నారు. శ్రీలంకలో హిందువులైన తమిళులు ఇబ్బందులు పడుతున్నా వారి గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. దేశంలో అత్యధిక జనాభాగా ఉన్న హిందువులకు పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంట్ ధరలు ఎందుకు పెంచుతోందన్నారు. సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముందు హిందువులను ఏదో రకంగా మభ్య పెట్టి ఓట్లు రాబట్టుకోవడం కోసం ఈ విభజన రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఏ దేశంలోనైనా కొన్ని పౌరసత్వ చట్టాలు ఉంటాయని, అవి ఏదైనా ఒక నిర్దిష్ట కాలం పెట్టుకొని ఆ దేశంలో ఇన్ని సంవత్సరాలు పాటు నివసిస్తూ ఉంటే ఆ దేశపౌర సత్వం లభిస్తుందని అన్నారు. బిజెపి మత ప్రాతిపదికన తెచ్చిన ఈ చట్టాన్ని కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, తదితర రాష్ట్రాలు తాము అమలు చేయబోమని ప్రకటించాయని, మన రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడలేదన్నారు. ఇప్పటికైనా వైసిపి దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. టిడిపి, జనసేన వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఈ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రకటించాలని తీర్మానం చేశారు. లేకుంటే ఈ ఎన్నికల్లో ప్రజలు ఆయా పార్టీలకు ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, కెవిపిఎస్ నాయకులు ఎం.ఇస్సాక్, చేతి వృత్తులు జిల్లా కన్వీనర్ పి.ఆదిశేషు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్, ఆవాజ్ నాయకులు షేక్ కరీముల్లా, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ నాయకులు కె.రామాంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, నగర అధ్యక్షులు బి.జగన్నాథరావు, కార్యదర్శి వి.సాయి బాబు, ఏలూరు నగర అభివృద్ధి కమిటీ నాయకులు జె.గోపి పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న వక్తలు

విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలి : డిఇఒ

ప్రజాశక్తి - ఏలూరుస్పోర్ట్స్

నేటి నుంచి పదో తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, వారందరూ పరీక్షలు సజావుగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తేవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా 139 సెంటర్లలో పదో తరగతి పరీక్షలు నేటి నుంచి జరగనున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు పరీక్షలు నిర్వహించేందుకు కావాల్సిన పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేశారని తెలిపారు. మౌలిక, అత్యవసర వైద్య సదుపాయాలను ప్రతి పరీక్షా కేంద్రం వద్దా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని తెలిపారు. పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ఆలోచించి ప్రశ్నలకు సమాధానం రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినతరం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నివేదికల సమర్పణ సి.విజిల్, సువిదయాప్, కంట్రోల్ రూం నిర్వహణ తదితర అంశాలపై ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బందితో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణితో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై సంబంధిత అధికారులు, పర్యవేక్షక బృందాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మోడల్ ప్రవర్తన నియమావళి, వ్యయ ఉల్లంఘలను ఇతర ఏమైనా ఉల్లంఘనలు నివేదించడానికి నిర్దేశించిన సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుపై ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లో స్పందించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్‌కు రోజువారీ సమర్పించాల్సిన నివేదికలు సకాలంలో సమర్పించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది పూర్తి శ్రద్ధ పెట్టాలన్నారు. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికలు కమిషన్ నిషేధించిన ఫొటోలు, బ్యానర్లు వెంటనే తొలగించి, సంబంధిత నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యానికీ తావులేదని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన కంట్రోల్ రూమ్, వివిధ రూపాల్లో అందిన ఫిర్యాదులకు 24 గంటల్లో చర్యలు తీసుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారులు కూడా సి విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులను ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పరిశీలించాలన్నారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన ప్రచార తదితర సంబంధించిన అనుమతులను ఆన్ లైన్ ద్వారా సంబంధిత రిటర్నింగ్ అధికారులు అనుమతులు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్ టి.శ్రీపూజ, డిఆర్ఒ డి.పుష్పమణి, ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను ఆదివారం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణితో కలిసి పరిశీలించారు. అలాగే మీడియా మానిటరింగ్ సెల్‌ను సందర్శించారు. మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ సెల్ ఏర్పాటుపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ విభాగంలో పనిచేసే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి వారికి నిర్దేశించిన ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్ టి.శ్రీపూజ, డిఆర్ఒ డి.పుష్పమణి, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్ఎస్‌కె.ఖాజావలీ, ఎం.ముక్కంటి, కె.అద్ద య్య, వై.భవాని శంకరి, కె.భాస్కర్, కలెక్టరేట్ ఎఒ కె.కాశీ విశ్వేశ్వరరావు ఉన్నారు.



కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

కోడ్‌ను సక్రమంగా అమలు చేయాలి

డిపిఒ శ్రీనివాస విశ్వనాథ్

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, తప్పనిసరిగా అధికారులు, రాజకీయ పార్టీల నాయకుల ప్రవర్తన ఎన్నికల కోడ్‌కు లోబడి ఉండాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ సూచించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా కైకరం జాతీయ రహదారిపై ఉన్న నాయకుల విగ్రహాలను ఆయన స్వయంగా పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. కోడ్‌కు లోబడి నాయకుల విగ్రహాలను మూసివేసే సందర్భంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, శుభ్రమైన బట్టతో విగ్రహాన్ని పూర్తిగా మూసివేసి నాయకులను గౌరవించుకోవాలని అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల కోడ్ అమలుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు. దానిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికల కోడ్‌కు అడ్డుగా ఉన్న రాజకీయ పార్టీల బొమ్మలు, క్యాలెండర్లు, చిత్రపటాలు తీసివేయడం జరిగిందని అన్నారు. అలాగే రాజకీపార్టీల హోర్డింగులు, ఫ్లెక్సీలు, పోస్టర్లులను తొలగించడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేవిధంగా ప్రభుత్వోద్యోగులు ప్రవర్తించరాదని, ఉద్యోగులు విధుల నిర్వహణ ఎన్నికల ప్రవర్తనా నియామవాళికి లోబడి ఉండాలని, అతిక్రమించిన సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో పోలింగ్ శాతం పెంచాలని స్వీప్ కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయని, ఏథికల్ ఓటింగ్ జరిగే విధంగా కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా జరగడానికి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలూ చేపట్టిందని, సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఓటరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలపర్చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విస్తరణాధికారి సమసద్దీన్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు.

కైకరంలో విగ్రహాలకు ముసుగు వేస్తున్న డిపిఒ

పది పరీక్షలకు 6,23,092 మంది విద్యార్థులు

రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ జనరల్ డి.దేవానంద్ రెడ్డి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షల 23 వేల తొంబై రెండు మంది పదో తరగతి విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయబోతున్నారని, సాధారణ తనిఖీల్లో భాగంగా నగరంలోని పరీక్షా కేంద్రాన్ని తాను తనిఖీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ జనరల్ డి.దేవానంద్ రెడ్డి తెలిపారు. ఏలూరు నగరంలోని పదో తరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో ఒక పరీక్షా కేంద్రమైన అశోక్‌నగర్‌లోని కెపిడిటీ ఉన్నత పాఠశాలను దేవానంద్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుంచి పదో తరగతి పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో వారికి వైద్యం అందించే విధంగా కూడా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,473 పరీక్షా కేంద్రాల్లో ఆరు లక్షల ఇరవై మూడు వేల 92 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలియజేశారు. జిల్లాలో పరీక్షలు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహంతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తాను తనిఖీ చేస్తున్న దేవానంద్‌రెడ్డి

లోక్‌అదాలత్‌లో 1971 కేసుల పరిష్కారం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్

ప్రజాశక్తి - ఏలూరు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా ఈ నెల 16న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లావ్యాప్తంగా 1971 కేసులు పరిష్కరించినట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ తెలిపారు. ఈ లోక్‌అదాలత్‌కు జిల్లాలో 32 బెంచ్‌లు ఏర్పాటు చేశామని, ఏలూరులో 8, భీమవరం 4, కొవ్వూరు 4, నరసాపురం 3, తణుకు 4, తాడేపల్లిగూడెం 4, పాలకొల్లు 1, నిడదవోలు 1, జంగారెడ్డిగూడెం 1, చింతలపూడి 1, భీమడోలు కోర్టులో ఒక బెంచ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా 1971 కేసులను రాజీ చేశారని, వాటిలో 1760 పెండింగ్ కేసులున్నాయని తెలిపారు. 1346 క్రిమినల్ కేసులు, 51 కుటుంబ వివాద కేసులు, 168 మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు, 195 సివిల్ కేసులను రాజీ చేయగా 211 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించినట్లు వివరించారు. వీటిలో ఏలూరులో 614, భీమవరంలో 203, చింతలపూడిలో 87, జంగారెడ్డిగూడెంలో 121, కొవ్వూరులో 142, నర్సాపురంలో 59, పాలకొల్లులో 68, తాడేపల్లిగూడెంలో 155, తణుకులో 182, నిడదవోలులో 40, భీమడోలులో 84 కేసులు రాజీ చేసినట్లు పేర్కొన్నారు. వీటితోపాటు జిల్లావ్యాప్తంగా 2356 పెట్టి కేసులను కూడా రాజీ చేసినట్లు తెలిపారు. కేసుల పరిష్కారానికి సహకరించిన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.



బాధితులకు పత్రం అందజేస్తున్న న్యాయమూర్తులు

ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్షలు

ఉదయం 62.85 శాతం, మధ్యాహ్నం 62.50 శాతం అభ్యర్థులు హాజరు

జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి

ఏలూరు: జిల్లాలో ఎపిపిఎస్‌సి గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రమైన ఏలూరులో ఐదు కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు సుమారు 62.85 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గ్రూప్-1 పరీక్షల కోసం ఏలూరులో ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. గ్రూప్-1 పరీక్ష కోసం జిల్లాలో 4371 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా ఉదయం 2,747 మంది(62.85శాతం), మధ్యాహ్నం 2732 (62.50శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు.

దెందులూరు రిటర్నింగ్ అధికారిగా జెసి

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

దెందులూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారిగా ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి నియమితులయ్యారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

పోలవరం నుంచి సిపిఐ పోటీ

రాష్ట్ర నేత వనజ వెల్లడి

ప్రజాశక్తి - చింతలపూడి

అసెంబ్లీ ఎన్నికల్లో ఏలూరు జిల్లా పోలవరం నియోజవర్గం నుండి సిపిఐ ఇండియా కూటమి తరపున అభ్యర్థి పోటీకి నిలబడుతున్నట్లు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, సిపిఐ జిల్లా ఇన్‌ఛార్జి అక్కినేని వనజ తెలిపారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం చింతలపూడిలో బండి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సిపిఐ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అక్కినేని వనజ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఏలూరు పార్లమెంట్‌తో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సిపిఐ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని ఆమె కోరారు. కార్యవర్గ సమావేశం పోలవరం నియోజకవర్గం నుంచి సిపిఐ అభ్యర్థిగా కారం దారయ్య పేరును ఏకగ్రీవంగా ఆమోదిస్తూ రాష్ట్ర పార్టీ పరిశీలనకు తీర్మానాన్ని పంపించనున్నట్లు సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మనవ కృష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు యు.హేమ శంకర్, ఎమ్‌డి మున్నీరు, సన్నేపల్లి సాయిబాబా, బత్తుల వెంకటేశ్వరరావు, బాడిస రాము, ఎం.వెంకటాచారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు వనజ

ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి

'పది' పరీక్షల నిర్వహణపై ఎంఇఒ సురేష్

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మండలంలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు పూర్తిస్థాయిలో విద్యాశాఖ కృషి చేస్తుందని ఎంఇఒ జె.సురేష్ తెలిపారు. పటిష్ట బందోబస్తు నడుమ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. పదోతరగతి పరీక్షలపై ప్రజాశక్తితో ఆయన ముచ్చటించారు.

1 . 10 పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి అయ్యాయా?

పూర్తి అయ్యాయి

2. పది పరీక్షలు ఎప్పటి నుంచి ఎప్పటి వరకు జరుగుతాయి?

పదో తరగతి పరీక్షలు ఈనెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయి. ప్రధానమైన పరీక్షలు ఈనెల 27వ తేదీ వరకు పటిష్టమైన బందోబస్తు మధ్య జరుగుతాయి. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు రావాల్సి ఉంటుంది. ఏమైనా సందేహాలు ఉంటే ఒక్క రోజు ముందే పరీక్ష కేంద్రాలను తల్లిదండ్రులతో వచ్చి తనిఖీ చేసుకోవచ్చు.

3. 'పది' పరీక్షలకు ఎంతమంది హాజరు అవుతారు? సున్నితమైన పరీక్షా కేంద్రాలు గుర్తించారా?

మండలంలో మొత్తం 1,569 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారు. ఎటువంటి సున్నిత పరీక్ష కేంద్రాలు లేవు.

4. ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఏమైనా చర్యలు చేపట్టరా?

ప్రతి ఉన్నత పాఠశాలలో ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. స్థానిక పెద్దలు, తల్లిదండ్రుల సహకారం ఉన్నచోట్ల రాత్రి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాము. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం.

5. విద్యార్థులకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు?

పరీక్షలకు సన్నద్ధమవుతూ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలి. ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలి. ప్రతిరోజు సరిపడినంత నిద్రపోవాలి, పరీక్షలకు పూర్తిస్థాయి బందోబస్తుతో పాటు విద్యార్థులకు ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాము. విద్యార్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా పరీక్షలు రాయాలి. ప్రతిఒక్క ప్రశ్నా పత్రానికి ప్రత్యేక కోడ్ ఉంటుంది. ఈ పత్రాన్ని ఏ విద్యార్థి పూర్తి చేశాడు అన్న సమాచారం విద్యాశాఖ దగ్గర ఉంటుంది. విద్యార్థులకు నా తరుపునుంచి ప్రత్యేక అభినందనలు. చేతి రాతను మెరుగు పరచుకోవాలి, పరీక్షల సమయాల్లో ఊర్లకు, పార్టీలకు, ఫంక్షన్‌లకు వెళ్లకుండా, ఆటలకు దూరంగా ఉండండి. ముఖ్యంగా మొబైల్స్‌కు దూరంగా ఉండండి. ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి. ఈసారి గత సంవత్సరం కన్నా ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు చాలా కష్టపడుతున్నారు.

6. ఎన్ని పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు?

ఐదు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల-పరింపూడి, ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాల-కొయ్యలగూడెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-కన్నాపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-బయ్యనగూడెం, ఆగ్జిలియమ్ ఉన్నత పాఠశాల-గవరవరం.

7. ప్రయివేట్, ప్రభుత్వ స్కూల్స్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?

ప్రభుత్వ పాఠశాలలో మొత్తం విద్యార్థులు : 5625, ప్రయివేట్ పాఠశాలలో మొత్తం విద్యార్థులు : 4460

8. వెనుకబడిన విద్యార్థుల గురించి ఎలాంటి శిక్షణ ఇస్తున్నారు?

ప్రత్యేక అదనపు తరగతులతోపాటు వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ఒక ఉపాధ్యాయుడు, ప్రతిభ కలిగిన విద్యార్థికి జతచేసి ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నాము.

9. నాడు-నేడు పనులు ఎన్ని స్కూల్స్‌లో జరిగాయి, ఎంత ఖర్చు పెట్టారు? ఇంకా ఎన్ని పనులు జరగాలి?

నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలు-7, పాఠశాలలు-28 మొత్తం 35 పాఠశాలలో జరుగుతున్నాయి. రూ.5,07,14,134 ఇప్పటివరకు ఖర్చుచేయడం జరిగింది. ప్రస్తుతం నాడు-నేడు పనులు పురోగతిలో ఉన్నాయి.

10. వేసవి వస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నారా?

నాడు-నేడు పూర్తయిన పాఠశాలలో ఆర్‌ఒ ప్లాంట్ ద్వారా, మిగిలిన పాఠశాలలో పంచాయతీ లేదా ప్రత్యేక ఏర్పాటు ద్వారా శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నాము. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. అలాగే ప్రాథమిక చికిత్సను అందించేందుకు ఎఎన్‌ఎంలు కూడా అందుబాటులో ఉంటారు.



ముసునూరు: విద్యార్థులకు ప్యాడ్‌లు అందజేస్తున్న వార్డెన్

'పది' విద్యార్థులకు పెన్నుల అందజేత

ప్రజాశక్తి - భీమడోలు

గుండుగొలను, దాని పరిసర గ్రామాల నుంచి సోమవారం ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గ్రామస్తులు, దాతలు బెస్ట్ ఆఫ్ లక్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా అందుబాటులో ఉన్న సామాజిక మాధ్యమం ద్వారా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు. పరీక్షల సందర్భంగా అప్డేట్లు, మాదిరి ప్రశ్నా పత్రాలు వారి పరిశీలన కోసం అందజేస్తామన్నారు. ఇదేవిధంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం స్థానిక విఘ్నేశ్వర ఆలయం వద్ద ఉచితంగా పెన్నులు పంపిణీ చేస్తున్నట్లు దాతలు తెలిపారు.

విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి

ముసునూరు: తమ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో విజయం సాధించాలని ముసునూరు బాయ్స్ హాస్టల్ వార్డెన్ షేక్ నజీర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రమైన ముసునూరు బాయ్స్ హాస్టల్‌లో చదువుతున్న తమ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు, తదితర పరీక్ష సామాగ్రి అందజేసి, విద్యార్థులకు పరీక్షల్లో ఎలా మంచి మార్కులు రాబట్టాలో తెలియజేశారు.

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

నూజివీడు రూరల్: నూజివీడు నియోజకవర్గ పరిధిలో 17 పరీక్షా కేంద్రాల ద్వారా 3,345 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి సేవ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించచున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోను, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను అనుమతించేది లేదని, విద్యార్థులు నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

'పది' పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ఆగిరిపల్లి: పదవ తరగతి పరీక్షల నిర్వాహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లుగా ఆగిరిపల్లి మండల విద్యాశాఖాధికారి కె.సర్వేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రాలైన జెడ్‌పిహెచ్, ఎస్ఎఫ్ఎస్, ఎస్‌వి పబ్లిక్ స్కూళ్లలో రెగ్యులర్ విద్యార్థులు 594 మంది, ప్రయివేట్ విద్యార్థులు 196 మంది కలిపి మొత్తం 790 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లుగా తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు ఆయా స్కూళ్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లుగా ఆయన తెలియజేశారు.



వృద్ధురాలికి ఆర్థికసాయం చేస్తున్న మానవత సభ్యులు

'మానవత' ఆధ్వర్యాన వృద్ధురాలికి సాయం

ప్రజాశక్తి - పోలవరం

ఉండడానికి కనీసం ఇల్లు లేని దళిత వృద్ధురాలు బర్రె రాములమ్మకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పోలవరం మానవత సేవా సంస్థ అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ మానవత సేవా సంస్థ ద్వారా అనేక సేవలు చేస్తున్నామని దానిలో ప్రధానంగా వైద్యం, విద్య, కుటుంబ పోషణ లేని వృద్ధులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. ఈ సంస్థలో ఎవరైనా సభ్యత్వం పొందాలంటే 600 రూపాయలు కట్టి పేరు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ఉపాధ్యక్షులు పూనెం పోసిరావు, చంద్రయ్య, ఆకుల నరసింహమూర్తి, నారాయణ, కోటంరాజు, రాంబాబు, వెంకటేశ్వరరావు, సిద్ధా కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ మృత్యుంజయరావు

'ఎంసిసి'ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని(ఎంసిసి) కట్టుదిట్టంగా అమలు చేయటంలో ప్రతిఒక్క అధికారి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆగిరిపల్లి తహశీల్దార్ బి.మృత్యుంజయరావు అన్నారు. ఆదివారం ఆగిరిపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంసిసి), స్పెషల్ స్క్వాడ్ టీం(ఎస్ఎస్‌టి), ఎఫ్ఎస్‌టి టీం సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.శామ్యూల్, ఎంఇఒ కె.సర్వేశ్వరరావు, ఎస్ఐ బి.సురేంద్రకుమార్, ఇఒపిఆర్‌డి సిహెచ్.శేఖర్, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

టి.నరసాపురం: రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతిఒక్క రాజకీయ పార్టీల నేతలు, అధికారులు ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని ఎంపిడిఒ కె.జోగేశ్వర రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ప్రభుత్వ స్థలాల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు తొలగించడంతో పాటు నాయకుల విగ్రహాలకు ముసుగు తొడిగారు. ప్రయివేటు స్థలాల్లో ఏర్పాటు చేసే ఫ్లెక్సీలకు వ్యక్తులు పంచాయతీ కార్యదర్శికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలని ఆయన తెలిపారు.

21 నుంచి నిష్కళంకమాత ఉత్సవాలు

ప్రజాశక్తి - ముసునూరు

ఈనెల 21, 22, 23వ తేదీల్లో జరుగు నిష్కళంకమాత ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆధ్యాత్మిక గురువు ఫాదర్ జోసఫ్ తంబి పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రమైన ముసునూరు ప్రధాన చర్చి వద్ద ఫాదర్ గాంధీరాజ ఆధ్వర్యంలో నిష్కళంకమాత ఉత్సవాల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పణాలయం సిస్టర్లు, లాజర్, బెనర్జీ మాస్టారు, స్వామిదాసు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

యువతి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని ఓ ప్రయివేట్ కంపెనీలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన 17 సంవత్సరాల యువతి ఆదివారం అనుమానాస్పదంగా మృతి చెందింది. చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814



పరిచయ కార్యక్రమం నిర్వహిస్తున్న విజయరాజు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : విజయరాజు

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మొదట స్థానంలో నిలబెట్టి, అభివృద్ధికి ఖచ్చితంగా కృషి చేస్తానని వైసిపి చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. లింగపాలెం మండలం పుప్పాలవారిగూడెం గ్రామంలో పరిచయ కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. అనంతరం ఆరోగ్యమాత దేవాలయంలో ప్రార్థనలో పాల్గొన్నారు. ప్రజల ఆశీస్సులు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, శ్రీను, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

'ప్రజాస్వామ్యాన్ని పాలకపక్షాలు అపహాస్యం చేస్తున్నాయి'

ప్రజాశక్తి - కామవరపుకోట

ఆధునిక పాలనా విధానంలో ప్రజాస్వామ్యానికి మించినది మరొకటి లేదని, కాని ప్రజాస్వామ్యాన్ని అదేపేరుతో వివిధ రూపాల్లో పాలకపక్షాలు అపహాస్యం చేస్తున్నాయని సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టివిఎస్ రాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని రత్నగిరి నగర్ శాఖ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని, ఆర్థిక నేరస్తులు జగన్మోహన్ రెడ్డిని, అవకాశవాదులైన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ను చిత్తుగా ఓడించి సిపిఐ, సిపిఎం భాగస్వాములుగా ఉన్న ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఈ దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ దేశ ప్రజలకు వరగబెట్టింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర విభజన అంశాలను అమలు చేయకపోగా, ఆంధ్రప్రదేశ్‌కు 10 ఏళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన హామీని అమలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హోదా సాధన కోసం ప్రధానమంత్రి కాలర్ పట్టుకుని హోదా తెస్తానని చెప్పిన జగన్ రెడ్డి తనపై ఉన్న క్రిమినల్ కేసులను మాఫీ చేసుకోవడం కోసం నరేంద్ర మోడీ కాళ్ళు పట్టుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో గ్రామ కమిటీ సభ్యులు కొత్తపల్లి కృష్ణ, కొత్తపల్లి నాగరాజు, కొత్తపల్లి నాగమణి, మంగతాయారు, రత్నకుమారి పాల్గొన్నారు.

ఎఐటియుసి అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరు కార్పొరేషన్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మున్సిపల్ వర్కర్స్ సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన నాయకుడు అర్జీ ప్రసాద్ పోరాటాల స్ఫూర్తితో మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి నిర్మాణ అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక ఎఐటియుసి జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఆదివారం సాయంత్రం ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మాజీ నాయకులు, ఎఐటియుసి నాయకులు అర్జీ ప్రసాద్ సంతాప సభ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. అర్జీ ప్రసాద్ చిత్రపటానికి ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు కె.కృష్ణమాచార్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు, ఎఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పుచ్చ శంకర్, దొడ్డిగర్ల నాగబాబు, ఎఐటియుసి నాయకులు కడుపు కన్నయ్య పాల్గొన్నారు.

వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు తొలగింపు

ప్రజాశక్తి - పోలవరం

ఎన్నికల సంఘం ఎన్నిక తేదీలను ప్రకటించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో పోలవరం మండలంలో బహిరంగ ప్రదేశాల్లో ఉంచిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను, పోస్టర్లను ఆదివారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కొండలరావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ఎన్నికల కమిషనర్, పోలవరం ఎంపిడిఒ జి.శ్రీను ఆదేశాలతో బహిరంగ ప్రదేశాల్లో ఉంచిన వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తొలగించి వాటిని స్థానిక పంచాయతీ కార్యాలయానికి తరలించడం జరుగుతుందని అన్నారు. పోలవరం పంచాయతీ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో ఉంచిన వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను ఆయా పార్టీల ప్రతినిధులు స్వచ్ఛందంగా తొలగించాలని, విగ్రహాలకు ముసుగులు వెయ్యాలని సూచించారు.

ఆగిరిపల్లిలో ఫ్లెక్సీలను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

పోలవరంలో ఫ్లెక్సీలను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

ఆగిరిపల్లి: సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రక్రియ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో ఆదివారం రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో పలు పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్స్ తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.మృత్యుంజయరావు, ఎంపిడిఒ పి.శామ్యూల్, ఎస్ఐ బి.సురేంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శి బి.ప్రసాద్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఐదుగురు పంచాయతీ కార్యదర్శులకు డిడిఒ అధికారాలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేకంగా ఒక పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండేలా ప్రస్తుతం గ్రామ సచివాలయాల్లో గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శుల హోదాలో పనిచేస్తున్న వారికి డిడిఒ అధికారాలు కల్పించింది. 2019లో సచివాలయాల వ్యవస్థ ఏర్పాటుకు ముందు గ్రామ పంచాయతీల్లో గ్రేడ్ 1, 2, 3, 4 కేటగిరీ పంచాయతీ కార్యదర్శులు మాత్రమే విధులు నిర్వహించారు. చిన్నవైతే మూడు, నాలుగు పంచాయతీలకు కలిపి ఒకే కార్యదర్శి బాధ్యతలు నిర్వహించేవారు. పంచాయతీరాజ్ శాఖ దీన్ని క్లస్టర్ పంచాయతీ విధానంగా వ్యవహరిస్తోంది. ఇప్పుడు సచివాలయాల ఉద్యోగుల ప్రొబేషన్ ఖరారు ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులకు కూడా 1, 4 గ్రేడ్ కేటగిరీ పంచాయతీ కార్యదర్శుల తరహాలోనే అన్ని రకాల డిడిఒ అధికారాలు దక్కుతాయి. తద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేకంగా ఒక కార్యదర్శిని కేటాయించడం ద్వారా పంచాయతీల కార్యకలాపాల నిర్వహణలో వేగం పెరిగే అవకాశం ఉంటుంది. మండలంలో దేవపూడి, పేరూరు, పెనుమల్లి, సింగరాయపాలెం, అల్లూరు గ్రామ సచివాలయాల్లో గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్న పి.మనోజ్ కుమార్, ప్రదీప్, శ్రీనివాస్, సత్యవాణి, కిరణ్ అనే ఐదుగురుకి పంచాయతీ కార్యదర్శుల తరహాలోనే అన్ని రకాల డిడిఒ అధికారాలు దక్కడంతో పలు గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ఎన్నికల ప్రచారానికి కమిటీ

ప్రజాశక్తి - భీమడోలు

టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం కోసం ఒక కమిటీగా ఏర్పడి ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రచారం చేస్తామని జనసేనకి చెందిన కూటమి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు, టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలిపారు. ఇదేక్రమంలో సామాజిక మాధ్యమాల్లో కూటమి పొత్తుకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టరాదన్నారు. సంయమనం పాటించాలని కార్యకర్తలను కోరుతూ సంయుక్త ప్రకటన చేశారు. భీమడోలులోని టిడిపి కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి టిడిపి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. దీనికి నియోజకవర్గ పరిధిలోని టిడిపి, దాని అనుబంధ సంస్థలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన తరపున ఉంగుటూరు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న పత్సమట్ల ధర్మరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పొత్తుల వల్ల కలిగే కొన్ని ఇబ్బందులను వారి దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన వారు సమస్యల పరిష్కారానికి కూటమి నాయకులు సమావేశమై, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనతరం గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేన అభ్యర్థి విజయానికి టిడిపి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఇంతవరకు తనకు అండగా ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు అదే తరహాలో కూటమి పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మరాజుకు అండగా నిలవాలని కోరారు. కూటమిలోని అన్ని పార్టీలకు చెందిన కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తాను విజయం సాధిస్తే, ఆ విజయం నైతికంగా గన్ని వీరాంజనేయులు దేనని కార్యకర్తలు భావించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి పార్టీలకు చెందిన కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

విస్తృతస్థాయి సమావేశంలో జనసేన అభ్యర్థి ధర్మరాజుతో గన్ని

మామిడిగొందిలో 'గ్యాక్ ఫ్రూట్' సాగు

విదేశాల్లో పండే ఖరీదైన పంట వేసి సక్సెస్ అయిన ఆదివాసీ గిరిజన యువకుడు వెంకట్

ప్రజాశక్తి - పోలవరం

వియత్న, మలేషియా, థాయిలాండ్, చైనా దేశాలలో పండే ఖరీదైన గ్యాక్ ఫ్రూట్ పంటని పోలవరం మండలం మామిడిగొంది గ్రామంలో ఆదివాసీ గిరిజన యువకుడు వెంకట్ సాగు చేసి సక్సెస్ చేశారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో మొట్టమొదటి సారిగా మామిడిగొందిలో విదేశాల్లో పండే ఖరీదైన గ్యాక్ ఫ్రూట్ పంటని సాగు చేస్తున్నట్లు వెంకట్ తెలిపారు. ఈ పండు కేజీ ధర సుమారు రూ.వెయ్యి నుంచి రూ.1,200 వరకు ఉంటుందన్నారు. వియత్న, చైనా దేశాలలో సాంప్రదాయ వైద్య విధానంలో ఈ పండును విరుగుగా ఉపయోగిస్తారు. బిటా కోరేటిన్, ఒమేగా, కొవ్వు ఆమ్లాలను ఈ పండు కలిగి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న గ్యాక్ ఫ్రూట్‌ను పోలవరం మండలం మామిడిగొంది గ్రామంలో వెంకట్ సాగు చేస్తున్నారు. పుచ్చకాయ కుటుంబానికి చెందిన గ్యాక్ ఫ్రూట్ పక్వానికి వచ్చే ముందు నాలుగు రంగుల్లోకి మారుతుంది. ఆడ, మగ రెండు రకాలుగా ఉండే ఈ మొక్కలను పక్కపక్కనే నాటడంతో పరాగ సంపర్కం చెందుతాయి. ప్రకృతి పరాగ సంపర్కం కన్నా చేతి పరాగ సంపర్కం వల్ల మెరుగైన దిగుబడి వస్తాయని రైతులు చెబుతున్నారు.

గ్రాక్‌ఫ్రూట్‌తో వెంకట్

కంటిచూపు, హార్ట్ ఎటాక్, క్యాన్సర్ వంటి వ్యాధులకు గ్యాక్ ఫ్రూట్ పనిచేస్తుందని, చర్మం కాంతివంతంగా ఉండేందుకు ఈ ఫ్రూట్ దోహదపడుతుందని వెంకట్ ఆయన మాటల్లో వివరించారు. గ్యాక్ ఫ్రూట్‌ను హెవెన్ ఫ్రూట్‌గా కూడా పిలుస్తారు. వాతావరణం అనుకూలిస్తుందో లేదో అని ప్రస్తుతం 300 మొక్కలు నాటడం జరిగిందని, మంచి ఫలితం కనిపించిందని అన్నారు. వచ్చే జూన్, జూలై నెలలో రెండు ఎకరాలు సాగు చేస్తానని, రెండు ఎకరాలకు వెయ్యి మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. ఒక చెట్టుకు సుమారు 60 కాయల వరకు కాస్తాయని, ఒక్కొక్క కాయ సుమారు కేజీ బరువు ఉంటుందని తెలియజేశారు.

ఉచిత మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

ఉచిత వైద్య శిబిరంలో మందుల పంపిణీ

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని గెడ్డపల్లి ఏజెన్సీ గ్రామంలో ఆదివారం ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం వైద్యులు గోలి రామారావు కొండరెడ్లకు ఉచిత వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోలి రామారావు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో 117 మెడికల్ క్యాంపులు నిర్వహించామని, ఈ క్యాంపులో వెయ్యిమంది రోగులకు ఉచిత వైద్య సేవలందించినట్లు తెలిపారు. ఉచిత రక్త పరీక్షలు, ఇసిజిలు నిర్వహించి, మలేరియా, మధుమేహం, ఇతర రోగాలకు లక్ష రూపాయల విలువ చేసే మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కొండరెడ్లు వారి జీవన ఆహార శైలి వల్లనే ఎదురయ్యే వేరియంట్లను ఎదుర్కొంటున్నారన్నారు. గైనకాలజిస్ట్ పద్మావతి, వైద్యులు పివిఎస్ఎన్ రాజు, సర్పంచి సూంద్రు శారద, వి.రాము, ఎవి.రాజు, ఎస్‌కె.నయీం, ఎస్‌కె.ఇస్మాయిల్, తేజ, నవీన్, వీరబాబు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న స్వాతి

డిఎన్‌ఆర్‌ను ఆశీర్వదించాలి

కోడలు ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావును మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోడలు దూలం స్వాతి ఆదివారం పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని వైవాక గ్రామంలోని దళితవాడలో ఇంటింటా తిరిగి సార్వత్రిక ఎన్నికల ప్రచారం చేశారు. మరోమారు డిఎన్‌ఆర్‌ను ఆశీర్వదించాలని మహిళలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఆమె వెంట ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్‌పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపి సునీత, మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిరసన దీక్ష విరమణ

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని పేయ్యేరు శివారు వైఎస్ఆర్ కాలనీలో డ్రయినేజీలు నిర్మించి మురుగు సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు చేస్తున్న రిలే నిరసన దీక్షలు తహశీల్దార్ కుమారి, ఇఒపిఆర్‌డి డిఎల్.నారాయణ ఇచ్చిన హామీతో కాలనీవాసులు దీక్షలు విరమించారు. త్వరగా డ్రయినేజీలు నిర్మించి కాలనీవాసులకు మురుగు సమస్య ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. అధికారులు ఇచ్చిన హామీతో కాలనీవాసులు గత నాలుగు రోజులుగా చేస్తున్న రిలే నిరసన దీక్షలు విరమించినట్లు కాలనీవాసులు మొవ్వ పనేంద్ర తెలిపారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ

వైసిపిలోకి పలువురు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధికి, దెందులూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామానికి చెందిన టిడిపి యువత వైసిపిలోకి చేరింది. ఆదివారం చేరిన వారిలో గోరింకల నాని, భూపతి ఆనంద్, కోరు అమ్మన్ రాజ్, కలపర్తి నిఖిల్, పితా చరణ్, వంశీ, దెందులూరు ఎంఎల్ఎ కొఠారు అబ్బయ్య చౌదరి సమక్షంలో వైసిపిలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చేరిన వారందరికీ కండువాలు కప్పి వైసిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాగళం సభకు తరలిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - చాట్రాయి

మండలం నుంచి గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో జరిగే ప్రజాగళం బహిరంగ సభకు ఆదివారం టిడిపి శ్రేణులు తరలివెళ్లారు. ఏలూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి, విజయ మిల్క్ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు, మండల మాజీ ఎంపిపి కందుల కృష్ణ, మండల సీనియర్ నాయకులు పుచ్చకాయల నోబుల్ రెడ్డి, కొత్తగూడెం టిడిపి పార్టీ గ్రామ అధ్యక్షులు వెల్ది నాగేశ్వరావు, చల్లగుళ్ల శేఖర్, చల్లగుళ్ల రాజారత్నం, మర్రివాడ శ్రీనివాసరావు, పర్వతాపురం టిడిపి పార్టీ గ్రామ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కంచర్ల హనుమంతరావు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు వెళ్లారు.

ముదినేపల్లి: మండలంలోని గురజ, ముదినేపల్లి, పెనుమల్లి తదితర గ్రామాల నుంచి ఆదివారం టిడిపి, జనసేన, బిజెపిలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో జరిగిన బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ప్రజా గళం బహిరంగ సభకు బయలుదేరి వెళ్లిన వారిలో కొడాలి వినోద్, అడుసుమిల్లి రామకృష్ణ, పి.రాధాకృష్ణ, వీరాబత్తిన సుధ, జాస్తి వెంకటేశ్వరరావు, వీరమల్లు శివరామ్ ప్రసాద్, వీరిశెట్టి ప్రసాద్, పెర్ని పాల్గొన్నారు.